## ప్రెస్ నోట్

---

# చివరి మైలు సవాళ్లు (లెంగ్త్ ఆఫ్ లాస్ట్ మైల్)

### NREGA వేతన చెల్లింపులలో ఆలస్యం మరియు ఆటంకాలపై పరిశోధన నివేదిక

**లిబ్టెక్ ఇండియా** | 18 నవంబర్, 2020

Twitter: @LibtechIndia | Website: www.libtech.in

గ్రామీణ భారతదేశంలో రోజువారీ కూలీ కార్మికుల కుటుంబాలకు సంవత్సరానికి 100 రోజుల ఉపాధిని అందించడానికి మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం (MGNREGA) ఉద్దేశించబడింది. డైరెక్ట్ బెనిఫిట్ ట్రాన్స్ఫర్ (డిబిటి) చొరవతో కేంద్ర ప్రభుత్వం (GoI ) కార్మికుల బ్యాంక్ ఖాతాలకు నేరుగా ఉపాధి వేతనాలు బదిలీ చేస్తుంది, వేతన చెల్లింపుల్లో ఆలస్యం కావడం ఉపాధి హామీ కార్మికులు ఎదుర్కొంటున్న ముఖ్యమైన సమస్యలలో ఒకటి.

డిబిటి యొక్క సాంకేతిక నిర్మాణంపై కేంద్ర ప్రభుత్వం చాలా శ్రద్ధ కనబరిచినప్పటికీ, డబ్బు వారి ఖాతాలకు జమ అయిన తరువాత వారి వేతనాలను బ్యాంక్ నుండి పొందడంలో కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యల పైన కేంద్ర ప్రభుత్వం చాలా తక్కువ శ్రద్ధ పెట్టింది. ఈ అడ్డంకులను 'చివరి మైలు సవాళ్లు' అని పిలుస్తారు. కొన్ని చివరి మైలు సవాళ్లను అంచనా వేయడానికి, లిబ్టెక్ ఇండియా సెప్టెంబర్ మరియు నవంబర్ 2018 మధ్య ఆంధ్రప్రదేశ్ (AP), జార్ఖండ్ (JH) మరియు రాజస్థాన్ (RJ) లలో 1947 NREGA కార్మికులపై ఒక సర్వే నిర్వహించింది.

లిబ్టెక్ ఇండియా సామాజిక శాస్త్రవేత్తలు, కార్యకర్తలు, డేటా శాస్త్రవేత్తలు, ఇంజనీర్ల బృందం ,. వారు అనేక రాష్ట్రాలలో NREGAలో వేర్వేరు అంగాలపై చురుకుగా పనిచేస్తున్నారు. ఈ నివేదిక లిబ్టెక్ ఇండియా సభ్యుల గ్రామీణ ప్రజా సేవల పంపిణీకి సంబంధించి దశాబ్దాల పని ఆధారంగా రూపొందించారు. చివరి మైలు సవాళ్ళపై దృష్టి కేంద్రీకరిస్తూ, మేము 'చివరి మైలు యొక్క పొడవు: NREGA వేతన చెల్లింపులలో ఆలస్యం మరియు వేతనాల చెల్లింపుల పంపిణీ ఏజెన్సీలను (బ్యాంక్ ,పోస్ట్ ఆఫీస్,సీ .స .పి ) నుండి కార్మికులు డబ్బు తీసుకోవడానికి ఎదురుకున్న సమస్య అనే అంశాల మీద పరిశోధనా నివేదికను విడుదల చేస్తున్నాము. ఈ పరిశోధన కొరుకు బెంగళూరులోని అజీమ్ ప్రేమ్‌జీ విశ్వవిద్యాలయం యొక్క పరిశోధనా కేంద్రం నుండి నిధులు మంజూరు చేయబడింది.

బ్యాంకులు, కస్టమర్ సర్వీస్ పాయింట్స్ (సిఎస్పి), బిజినెస్ కరస్పాండెంట్స్ (బిసి), పోస్ట్ ఆఫీస్ మరియు ఎటిఎంలను ఉపయోగిస్తున్నప్పుడు వివిధ చెల్లింపుల పంపిణీ ఏజెన్సీలను ఉపయోగిస్తున్నప్పుడు కార్మికుల అనుభవాన్ని అర్థం చేసుకోవడానికి పరిశోధన ద్వారా ప్రయత్నించాం . విస్తృతంగా, కార్మికుల కోణం నుండి ఈ క్రింది అంశాలను పరిశీలించాం: (ఎ) బ్యాంకింగ్ నిబంధనల గురించి అవగాహన (బి) సమాచార లభ్యత (సి) వేతనాలు చేతికి అందడంలో ఎదురయ్యే కష్టాల స్వభావం. కష్టాలకు ఉదాహరణలు-వేతనాలు withdraw చేయడానికి సమయం ఎక్కువ తీసుకోవడం, డబ్బును పొందడానికి పదేపదే చెల్లింపుల పంపిణీ ఏజెన్సీలను సందర్శించాల్సి రావడం, పాస్‌బుక్ అప్‌డేటింగ్ సదుపాయాలు లేకపోవడం, ఆధార్ సంబంధిత సమస్యలు మొదలైనవి. (డి) పారదర్శకత & జవాబుదారీతనం (ఇ) తిరస్కరించబడిన చెల్లింపులు (ఎఫ్) ఫిర్యాదుల పరిష్కారం.

సర్వే ఫలితాలు మండల స్థాయిలో జరిగినప్పటికీ, మా పరిశీలనలు మరియు గణాంక అంచనాలు మేము ఎంచుకున్న రాష్ట్రాలకు మొత్తం ప్రాతినిధ్యంగా ఉంటాయని మా అనుభవం ద్వారా చెప్పగలం. మేము కార్మికులు వేతనాలు పొందడంలో ఎదుర్కొనే ఇబ్బందులని అనేక కోణాల నుండి కలిపి, hardship స్కోర్లను రూపొందించాం. ఇది రాష్ట్రాలలో కార్మికుల అనుభవాన్ని పోల్చడానికి సూచికగా పనిచేసింది. మొత్తంమీద, పేమెంట్ ఏజెన్సీతో సంబంధం లేకుండా, AP లోని కార్మికులు తక్కువ కష్టాలను అనుభవించగా, జార్ఖండ్ లో ఉన్న వారు చాలా కష్టాలను ఎదుర్కొన్నారని మేము కనుగొన్నాము. పోస్టాఫీసు (AP లో ఉన్న కార్మికులు మాత్రమే ఉపయోగిస్తున్నారు ) సేవల నాణ్యతతో కార్మికులు చాలా సంతృప్తి చెందినట్లు తెలిపారు.
గ్రామీణ బ్యాంకులు చాలా రద్దీగా ఉండడం, పంచాయతీలకు దూరంగా ఉండడం కలిసి అనేక సందర్భాల్లో, కార్మికులు తమ వేతనాలను తీసుకోవడానికి అనేక సార్లు వెళ్లాల్సి ఉంటుందని సూచిస్తుంది. జార్ఖండ్ లో 42 శాతం, రాజస్థాన్ లో 38 శాతం మంది బ్యాంకుల నుంచి వేతనాలు పొందటానికి 4 గంటలకు పైగా సమయం తీసుకున్నారు. దీనికి విరుద్ధంగా, ఇది AP లో కేవలం 2 శాతం మాత్రమే. మొత్తం మీద, 45 శాతం మంది తమ వేతనాలు తీసుకోవడం కోసం బ్యాంకుకు పలుసార్లు సందర్శించాల్సి వచ్చింది.

సామీప్యత కారణంగా CSP / BC లు వారి బ్యాంకు శాఖ లావాదేవీలకు అనుకూలమైన ప్రత్యామ్నాయంగా కార్మికులు భావిస్తున్నారు అయినప్పటికీ, వారిలో 40 శాతం మంది బయోమెట్రిక్ వైఫల్యం కారణంగా CSP లు / BC లకు అనేక సార్లు సందర్శించాల్సి వచ్చింది. CSP / BC లకు పాస్‌బుక్ నవీకరణ/అప్డేట్ సౌకర్యాలు లేవు. వీటితో పోల్చితే, AP లో పోస్టల్ ఖాతాలు ఉన్న వ్యక్తులందరికీ, ప్రతి లావాదేవీకి వారి పాస్‌బుక్‌లను అప్డేట్ చేశారు . AP లో గణనీయమైన నిష్పత్తిలో CSP లు / BC లలో రశీదులు లభించగా, జార్ఖండ్ మరియు రాజస్థాన్ లో ఉన్న వారికి అరుదుగా రశీదులు ఇవ్వబడ్డాయి. CSP లు / BC లకు జవాబుదారీతనం, సరైన మార్గదర్శకాలు లేకపోవడం కారణంగా సీ.ఎస్.పి లో కొంతమంది కార్మికులు అక్కడ లావాదేవీలు జరిపినందుకు కార్మికుల నుంచి చార్జీలు వసూలు చేస్తున్నారు, అంటే ఉచిత సేవకు CSP వారు కార్మికులకు అవగాహన లేదు కాబట్టి కొంత డబ్బు చార్జీల రూపం లో తీసుకుంటున్నారు . అయితే ఈ విధంగా చార్జీల వసూలు చేసిన రాష్ట్రాల లో 45% మంది వినియోగదారులు జార్ఖండ్ రాష్ట్రము నుంచి ఉన్నారు. కార్మికులతో మేము జరిపిన ఇంటర్వ్యూలలో వారికి బ్యాంకుల పట్ల తమ విశ్వాసాన్ని వ్యక్తపరిచారు .

ఆధార్ ఆధారిత చెల్లింపులు మరియు కేంద్రీకరణ వలన కార్మికులకు వారి వేతనాలు ఎక్కడ జమ అయ్యాయి మరియు వారి చెల్లింపులు తిరస్కరించబడినప్పుడు ఏమి చేయాలి అనే దానిపై చాలా సార్లు సరైన సమాచారం అందుబాటులో లేదు . తిరస్కరించబడిన చెల్లింపులుపై ఈ పరిశోధనలో మేము చాలా శ్రద్ధ వహించాము. తిరస్కరించబడిన చెల్లింపులు తప్పు ఖాతా సంఖ్యలు మరియు బ్యాంక్ ఖాతాలతో తప్పు ఆధార్ మ్యాపింగ్ వంటి సాంకేతిక కారణాల వల్ల జరుగుతాయి. ఇవి బౌన్స్ చెక్కు లాంటివి. అంతర్లీన సమస్యలను సరిదిద్దకపోతే కార్మికులకు ఈ వేతనాలు చేరవు /అందవు . జూలై ఒకటి 2020 నాటికి అధికారిక లెక్కల ప్రకారం, గత ఐదు సంవత్సరాలలో రూ . 4,800 కోట్ల విలువైన చెల్లింపులు దేశం మొత్తంలో తిరస్కరించబడ్డాయి మరియు సుమారు రూ. 1,274 కోట్ల విలువైన వేతనాలు కార్మికులకు చెల్లించాల్సి ఉంది.

మొత్తంగా కార్మికుల లో బ్యాంకింగ్ నిబంధనలు మరియు హక్కుల గురించి అవగాహన తక్కువగా ఉంది. ఉదాహరణకు, వారు ఇతర బ్యాంక్ శాఖలలో లావాదేవీలు చేయగలరో లేదో తెలియదు, అకౌంట్ లో ఉండాల్సిన కనీస నిల్వ కోసం అవగాహన లేదు . అధిక అవగాహన ఉన్న వారికి కూడా అధిక హార్డ్ షిప్ స్కోర్ నమోదు చేస్తున్నారు. బ్యాంక్ వినియోగదారులుగా ఉన్న కార్మికులు తమ పంపిణీ ఏజెన్సీ బ్యాంకు గా ఉండడానికి ఇష్టపడుతున్నారు . అందరికి కంటే ఎక్కువగా పోస్టాఫీసు వినియోగదారులు తమ ఖాతాలు అత్యధికంగా పోస్టల్ లో కొనసాగించడానికి ఇష్టపడుతున్నారు .

చివరి మైలు లో బలహీనమైన లింక్, సమర్థవంతమైన ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ లేకపోవడం. చట్టం యొక్క స్పష్టమైన ఉల్లంఘనలు కూడా కార్మికులు సమస్యలుగా భావించడాం లేదు అందువల్ల అవి నమోదు చేయబడడం లేదు . మొత్తం మీద, ప్రతివాదులలో కేవలం 28 శాతం మంది మాత్రమే తమ ఫిర్యాదులను నమోదు చేసుకున్నారు , అందులో 94 శాతం మంది మౌఖికంగా ఫిర్యాదు చేశారు.

కరోనా కారణంగా ఆర్థిక సంక్షోభం లో, NREGA ప్రాముఖ్యతను అతిగా అంచనా వేయలేము. మరియు, ప్రభావవంతమైన చివరి మైలు డెలివరీ చాలా ముఖ్యమైనది. నివేదిక ద్వారా, పాలసీ నిర్ణేతలు, విద్యావేత్తలు మరియు ఇతర పౌర సమాజ సభ్యులు చివరి మైలులో కార్మికులు ఎదుర్కొంటున్న సవాళ్లను సమిష్టిగా అర్థం చేసుకొని పరిష్కరించగలరని మేము ఆశిస్తున్నాము. మేము ఈ నివేదికలో వివరణాత్మక సిఫారసులను అందించాము మరియు కార్మికుల కోణం నుండి సూచించిన 'మీ హక్కులను తెలుసుకోండి చెక్‌లిస్ట్‌ను సమర్పించాము. ఈ సిఫారసులలో DBT ఫ్రేమ్‌వర్క్‌లో పనిచేసే ఇతర పథకాలకు (పీ.ఎం. కిసాన్,అమ్మవడి , ప్రసూతి అర్హతలు, స్కాలర్‌షిప్‌లు మొదలైనవి)సైతం వర్తిస్తాయి .

పూర్తి నివేదికను ఇక్కడ చదవండి

మరిన్ని వివరాల కోసం సంప్రదించండి:

చక్రధర్ బుద్ధ| samalochana@gmail.com | 9246522344

సకినా ధోరాజీవాలా | +91 9833419391 | sakinahnd@gmail.com
రాజేంద్రన్ నారాయణన్ | +91 9620318492 | rajendran.narayanan@apu.edu.in
Twitter: LibtechIndia | వెబ్‌సైట్: www.libtech.in